నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం,
మార్చి 09
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ధ్యేయం

▶▶ కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి ▶▶ గుంటూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కష్టాలను ఎదుర్కొంటూ అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్ళగల మహాశక్తి మహిళా లోకం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి






శ్రీనివాసులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వం రావు, ఏపీటీఎస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణాతో కలసి పాల్గొన్నారు, కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమకారులకు, వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను చేరుకోని స్పూర్తి దాయకంగా ఉన్న నాయకురాళ్ళకు, కుటుంబం మొత్తాన్ని ముందుకు తీసుకువెళుతున్న అమ్మలకు, శ్రమ జీవులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఏడు సంవత్సరాలుగా అతి కష్టమైన బడ్జెట్‌ను పార్లమెంట్ ప్రవేశ పెట్టిన నిర్మాలా సీతారమన్, దేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన తెలుగు రాష్ట్రానికి చెందిన బాడ్మింటన్ క్రీడకారిణి పీవీ సింధూ వంటి వారు ఎంతో మంది మహిళలు ఆదర్శంగా ఉన్నారన్నారు. దివంగత

నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్థి హక్కు కల్పించితే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు మహిళను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు స్వయంసహాయక సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రపంచంలోనే మహిళలను ముందుకు తీసుకువెళ్ళేలా రాజధాని డీల్లీకి మహిళను ముఖ్యమంత్రిగా నియమించారని, పార్లమెంట్ లోను 33శాతం మహిళలకు రిజిర్వేషన్ కల్పించారన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ మహిళల సాధికారిత, ఆర్దిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం అనేక

మిగతా 2లో

# రూ.5.50 కోట్ల తో రైల్వే శాఖ మూడు వంతెనల బ్రిడ్జి నిర్మాణం పూర్తి

▶▶ శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణ పనులు ఏప్రిల్ లో ప్రారంభం

▶▶ కేంద్ర గ్రామీణాభివృద్ధి, సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

▶▶ 3 వంతెనల బ్రిడ్జిని ప్రారంభించిన కేంద్ర మంత్రి



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణ పనులు ఏప్రిల్ లో ప్రారంభం కానున్నందున ప్రధాన ప్రత్యామ్నాయ మార్గమైన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చామని, నగరంలో ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారానికి మతపెద్దలు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయమంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. శనివారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక యం.యల్.ఎ లు నసీర్ అహమద్, గల్లా మాధవి లతో కలిసి మూడు వంతెనల దగ్గర రైల్వే శాఖ చేపట్టిన ట్రాక్ విస్తరణ అనంతరం ప్రజలకు రాకపోకలకు వీలుగా రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడు వంతెనల దగ్గర గతంలో ఉన్న రెండు ట్రాక్ లను నాలుగు ట్రాకులుగా రూ. 5.50 కోట్ల తో రైల్వే శాఖ చేపట్టిన పనులు నిర్దేశిత గడువుకు

మిగతా 2లో



# అంగరంగ వైభవంగా నేడు ముటుకూరు తిరునాళ్ల

▶▶ భక్తులను అలరించేందుకు ముస్తాబైన విద్యుత్ ప్రభలు

▶▶ విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణం

**దుర్గి, మేజర్ న్యూస్**

ముటుకూరు గ్రామంలో స్వస్తిశ్రీ విళంబి నామ సంవత్సర పాల్గొన శుద్ధ దశమి నాడు 1958వ సంవత్సరం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం నిర్మించారు. ఆలయ నిర్మాణానికి ముందు దగ్గరలో ఉన్న తేరాల సిద్దేశ్వర స్వామి వారి ఆలయానికి శివరాత్రి నాడు కుంకుమ బండ్లతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిపేవారు. ఆలయ నిర్మాణానంతరం ప్రతి సంవత్సరం శివరాత్రి తరువాత వచ్చే నవమినాడు స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించి, మరుసటి రోజు

మిగతా 2లో

# కూటమి చెప్పిందంటే చేసినట్టే..

## - 50 ఏళ్ల నందివెలుగు బ్రిడ్జి కల సాకారం

## - మానస సరోవరం నుంచి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిందంటే అది అమలై తీరుతుందని చెప్పడానికి నంది వెలుగు ఆర్వోబీ నిర్మాణమే నిదర్శనమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నందివెలుగు ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఒప్పించిన స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో తొలుత గుంటూరు రూరల్ లోని మానస సరోవరం నుంచి భారీ ర్యాలీగా స్వాగతం పలికారు. కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరాగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్ నందివెలుగు ఆర్వోబీ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పెమ్మసాని సహకారంతో గుంటూరు జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోందని తెలిపారు. 50 ఏళ్లుగా గుంటూరు, తెనాలి ప్రజల కల నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి 2014 సంవత్సరంలో సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ కేవలం రూ. 8 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అలా వదిలేసిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. గత ఎన్నికల సందర్భంగా నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చామని, చెప్పిన మాట చెప్పినట్లు కేవలం ఎనిమిది నెలల కాలంలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గుంటూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మహా సోలార్ పవర్స్ ప్రారంభం

నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్: టీడీపీ నరసరావుపేట పట్టణం ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్ ఆధ్వర్యంలో మహా సోలార్ పవర్స్ వ్యాపార సంస్థను ప్రారంభించనున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార సంస్థను ఆదివారం ఉదయం 10.54గంటలకు ప్రారంభోత్సవానికి సిద్ధం చేశామని చెప్పారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు హాజరవుతారని చెప్పారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకల్లో పాల్గొన్న శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ. ప్రతి మహిళా ఆర్థికంగా బలపడాలి అన్నారు. సమాజంలో గౌరవంగా బ్రతకాలి అని కోరారుమహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలన్నారు. మహిళ సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసి మహిళలకు అండగా నిలుద్దాం అని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , జిల్లా కలెక్టర్ పల్నాడు జిల్లా శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గున్నారు.

## బైక్ వేగంగా నడపోద్దంటే దాడి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలో ని స్టేషన్ రోడ్ లో బైక్ పై అతివేగంగా వెళుతున్న యువకులను వేగంగా బైకు నడపవద్దు నిదానంగా వెళ్ళమన్నందుకు విఘ్నేశ్వర స్వామి అనే వ్యక్తి పై దాడి చేసిన యువకులు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు. మద్యం మత్తులో వేగంగా వెళుతున్నారని అందుకే చెప్పానంటున్న బాధితుడు. ఇప్పటికైనా ప్రధాన రహదారిపై అతి వేగంగా బైక్ నడిపే వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు స్థానికులు.

# రేపు వ్యవసాయ కమీషనరేట్ వద్ద జరుగు ధర్నా జయప్రదం చేయండి



తెనాలి(కొల్లిపర), మేజర్ న్యూస్

పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని మద్దతు ధరలకు పంట కొనుగోలు చేయాలని కోరుతూ మార్చి 10న గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి కోరారు. శనివారం కొల్లిపర మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, అన్నవరపు లంక గ్రామాల్లో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల క్రిందట క్వింటాల్ పసుపు ధర రూ.16 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 9500కి పడిపోయిందని రూ.32 వేలు అమ్మిన మిర్చి పది పదకొండు వేల రూపాయలకుపడిపోయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. ఈనెల 10వ తేదీన సోమవారం గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం చుట్టగుంట వద్ద జరిగే ధర్నాలు రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి అచ్యుత సురేష్ కేసరి మాధవరెడ్డి రంగా కురవారెడ్డి బొట్టు కోటిరెడ్డి చంటి అవుతూ రత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరం కొత్తపేటలోని ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కడియాల శిల్ప సింధూర, డాక్టర్ వీర్నాల ప్రత్యూష్, డాక్టర్ పినాక పృథ్వి, డాక్టర్ యం.వి.హారికలతో కలసి కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు. అనంతరం లక్కీ డ్రా ను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కడియాల శిల్ప సింధూర మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్ మెంట్ కో ఆర్డినేటర్ పంతగాని యోహాన్., పలువురు ప్రముఖులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవునిపై విశ్వాసంతో తేజరిల్లుము

## క్రైస్తవ విశ్వాసులకు పాస్టర్ అబ్రహం జాన్ వెస్లీ లా వాక్య సందేశము

## 48వ గుడారాల పండుగ కు హాజరైన క్రైస్తవ విశ్వాసులు

గుంటూరు సిటీ





**మేజర్ న్యూస్ :**

దేవునిపై విశ్వాసముతో ఆరాధన చేయువారికి పరిశుద్ధ ఆశీర్వాదాలు దేవుని ద్వారా అందుతాయని, దేవునిపై విశ్వాసముతో క్రైస్తవ విశ్వాసులు వీరజిజర్లాలని పాస్టర్లు అబ్రహం, జాన్ వెస్లీలు విశ్వాసులకు వాక్య సందేశం అందించారు. లేమ ల్లెలోని దయాక్షేత్రం నందు 48వ గుడారాల పండుగ 2 రోజు ఆరాధన జరిగిన ఆరాధనలో జాన్ వెస్లీ అబ్రహం లు మాట్లాడారు. యేసయ్య 61 :1 ఏ బ్రా 10:4 అధ్యాయాల వాక్యాలను సవివరంగా బోధించారు. ఉదయం ఆరాధనలో దైవజనులు ఫెడ్రీ ఫాల్ దైవ సందేశాన్ని అందిస్తూ వర్షము ద్వారా ఏసుక్రీస్తులు విశ్వసించిన వారి జీవితాలు ఎలా ఉండబోతున్నాయి అనే అంశంపై వర్తమానం అందించారు. నీటి వర్షం, దీవెన వర్షం, ఆత్మవర్షం కురిసినప్పుడు ప్రజల జీవితాలు వర్ధిల్లుతాయన్నారు. అభివృద్ధి ఆశీర్వాదాలు చూడగలమన్నారు. రాజు పాస్టర్ మాట్లాడుతూ ఆరాధన గురించి, దైవారాధన గురించి వర్తమానం అందించారు.

# సమాజ పురోభివృద్ధి మహిళలతోనే సాధ్యం

- నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కోట సెంటర్ నందు రోడ్ సేఫ్టీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య మహిళా కార్మికులతో కలిసి రోడ్లను ఉడిచారు. పారిశుద్ధ్య కార్మికులకు రిఫలెక్ట్ జాకెట్లను అందించారు. నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వివిఐటిలో వైర్ కేబుల్స్ తయారీపై సదస్సు




**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు, పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడిన ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఎలక్ట్రికల్ కేబుల్స్, వైర్ తయారీ ఉపాధి అవకాశాల పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హెర్లిన్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పల్లె సోమేశ్వర రెడ్డి హాజరై మాట్లాడుతూ వైర్ డ్రాయింగ్ పరిశ్రమలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని,విద్యార్థులకు తెలిపారు. వైర్ డ్రాయింగ్ పరిశ్రమలోని తయారీ, నాణ్యత, భద్రత విభాగాలలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా.కె.గిరిబాబు, డైరెక్టర్ రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డా.టి. శ్రీనివాసరావు ఈఈఈ విభాగాధిపతి డా.ఎ.వి.సరేష్ బాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

పీఎం ఏజెఏవై ద్వారా డీఆర్డీఏ, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రాయితీ పై షీ ఆటోలు, మెప్మా ర్యాపిడ్ ద్వారా మహిళలకు ఈ బైక్ లను అందిస్తుందన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు బాలికలపై లైంగిక వేధింపులు ఎక్కువ శాతం కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రాంతాల్లోని తెలిసిన వారి వలనే జరుగుతున్నాయని, వీటి విషయంలో మహిళలు కొద్దిగా జాగ్రత్త వహిస్తే 90 శాతం అఘాయిత్యాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నత స్థానాలు అధిరోహిస్తున్నారన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గృహం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లోను మహిళలు విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. శాసనసభ్యులు మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్లటంలో మహిళల పాత్ర ఉన్నతమైనదన్నారు. సమాజంలో ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం అన్ని రంగాల్లోను మహిళలు పురుషులతో సమాన భాగస్వామ్యంలో ఉన్నారన్నారు. ఏపీఐటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, డిప్యూటీ మేయరు సజీలా మాట్లాడుతూ మహిళల శక్తి అద్వితీయం అని, వారు అన్నిరంగాల్లోను ప్రతిభను చూపి ఉన్నత స్థానాలు అధిరోహిస్తున్నారన్నారు.

వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీటీఎస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణా తో కలసి ఘనంగా సన్మానించి మెమోంటో, ప్రశంస పత్రం బహుకరించారు. డీఆర్డీఏ ద్వారా 9591 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరు చేసిన రుణం రూ. 121,24,00,000 మెప్మా ద్వారా 540 పట్టణ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరు చేసిన రుణం రూ. 78 కోట్ల చెక్కులను అందించారు.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, వివిధ ప్రతిభావంతులు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఐటీసీ బంగారు భవిష్యత్తు, నగరపాలక సంస్థల ఆధ్వర్యంలో మహిళా సాధికారిత, అభివృద్ధి సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్న స్టాల్స్ ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీటీఎస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ ఎస్సీ కార్పోరేషన్ పీఎంఏజేఏవై పథకం ద్వారా 82 మంది స్వయం సహాయక సంఘాలకు రూ. 1,39,50,000 విలువ కలిగిన షీ ఆటోలను, మెప్మా ద్వారా 10 మంది మహిళలకు ర్యాపిడో ఈ బైక్ లను, వివిధ ప్రతిభావంతుల విద్యార్థినిలకు ల్యాప్ టాప్ లు , హియరింగ్ ఎయిడ్, వీల్ చైర్స్ ను కేంద్ర మంత్రి పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజా వలి, ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మీ, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ దుర్గాబాయి, సీపీఓ శేషశ్రీ, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మీ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేషు, బీసీ సంక్షేమ శాఖ అధికారి మయూరి, మెప్మా పీడీ విజయలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసులు, వెంకట కృష్ణయ్య, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రూ.5.50 కోట్ల తో రైల్వే శాఖ మూడు వంతెనల బ్రిడ్జి నిర్మాణం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కొంత జాప్యంగా జరిగిన రాకపోకలకు వీలుగా సుందరంగా తీర్చిదిద్దారన్నారు. సదరు ప్రాంతంలో గతంలో ఉండే డ్రైనేజి సమస్యం ప్రస్తుతం లేకుండా చేశామని అధికారులు తెలిపారన్నారు. ఏప్రిల్ లో శంకర్ ఆర్.ఓ.బి పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కానున్నాయని, ఆ సమయంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మూడు వంతెనల ప్రాంతం చాలా కీలకమన్నారు. మూడు వంతెనల ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులు రోడ్డు విస్తరణకు స్థానిక ప్రార్ధన మందిరాల మతపెద్దలు, ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికే నగరంలో పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులు, విగ్రహాల వలన తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కారం జరుగుతుందన్నారు. నగరంలో ప్లాస్టిక్ వ్యర్ధాల వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, నగర కమిషనర్ నేతృత్వంలో త్వరలో పటిష్ట పరిష్కార చర్యలు చేపడతామన్నారు.కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సహకారం, గుంటూరు యం.పి, కేంద్రమంత్రివర్యుల తోడ్పాటుతో రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. కేంద్రమంత్రి చొరవతో ఇప్పటికే శంకర్ విలాస్, పెద పలకలూరు, గడ్డిపాడుల వద్ద ఆర్.ఓ.బి లు మంజూరయ్యాయని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న నందివెలుగు రోడ్డు ఆర్.ఓ.బి కి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గుంటూరు నగరాన్ని రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, త్రాగు నీరు వంటి మౌలిక వసతుల్లో మెరుగుపర్చుల ద్వారా కార్పోరేట్ నగరంగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రస్తుతం ప్రధాన డ్రైన్లలో పూడిక తీత, కల్వర్టుల దగ్గర మెష్ ల ఏర్పాటు ద్వారా డ్రైన్ల ఓవర్ ఫ్లో కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపు చేపడుతున్నామని, ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు మరియు పశ్చిమ నియోజకవర్గాలకు ప్రధానమైన వారధి అయిన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరణ చేసుకొని, అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుధీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న మూడు వంతెనల దగ్గర ట్రాక్ విస్తరణ పనులు రైల్వే అధికారులు చేపట్టారని, పెండింగ్ పనులు కూడా యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గుంటూరులో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని ఆధ్వర్యంలో నగరాన్ని ఆదర్శవంతమైన నగరంగ అభివృద్ధి చేసుకుంటామన్నారు. నగరాభివృద్ధిలో రోడ్ల విస్తరణ చాలా కీలకమని, విస్తరణకు నగర ప్రజలు సహకరించాలన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, దీర్ఘకాలంగా నగరంలో పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో కృషి చేస్తుందని, నగర ప్రజలు కూడా సహకరించాలన్నారు.

ముందు మనిషి తరువాతే మతమని ప్రజల అవసరాలకనుగుణంగా చేపట్టే రోడ్ల విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏ.పి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, ఏ.పి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర రావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జి.యం.సి యస్.ఈ నాగమల్లేశ్వర రావు, ఈ.ఈ సుందర రామి రెడ్డి, సి.పి రాంబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, రైల్వే నుండి ఏ.డి.ఆర్.యం, డి.సి.ఈ, ఏ.డి.ఈ.యన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నేడు ముటుకూరు తిరునాళ్ళ

(మొదటి పేజీ తరువాయి)

అనగా శుద్ధ దశమినాడు తిరునాళ్ల మహోత్సవాన్ని విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. 1958 నాటి నుండి మొదలుకొని నేటి వరకు ముటుకూరు గ్రామం ఉమ్మడి గుంటూరు జిల్లాలో గొప్పగా నిర్వహించే తిరుణాలలో రెండవ స్థానాన్ని పొంది కోటప్పకొండ తర్వాత అత్యధిక జనాదరణ పొందిన తిరుణాలగా ముటుకూరు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరుణాల చరిత్రకెక్కింది. ముటుకూరు తిరుణాలలో విశిష్టత ఏమిటంటే ప్రతి సంవత్సరం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులందరూ కలిసికట్టుగా పండుగ జరుపుకుంటారు. తిరునాళ్ళ రోజు గ్రామ పురవీధుల్లో విద్యుత్తు ప్రబల కాంతులతో గ్రామం ధగ ధగా మెరుస్తుంది. ఆ కాంతి సుమారుగా 10 నుంచి 15 కిలోమీటర్ల వరకు చేరుకుంటుంది.

అదేవిధంగా ఈ తిరుణాళ్ల కార్యక్రమంలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభలపై పాటలకచేరి, నృత్య నటులతో నృత్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి, తిరునాళ్ల రోజున గ్రామానికి వచ్చిన అతిథులందరికీ కనివిందు చేసే విధంగా వినోదం అందిస్తారు. అదేవిధంగా గ్రామంలోని పలువురు ప్రముఖులు, మరియు గ్రామస్తుల సహకారంతో గ్రామ పెద్దలు తిరునాళ్ళ రోజున గ్రామానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. సుమారుగా 30 క్వింటాళ్ల ధాన్యంతో అన్నదానం నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ముటుకూరు గ్రామంలోని తిరునాళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపేందుకు స్థానిక నాయకులు గ్రామస్తులు కృషి చేస్తున్నారు. తిరునాళ్ల నేపథ్యంలో ముట్కూరు గ్రామంలో ఏ విధమైన అవకతవకలకు ఆస్కారం లేకుండా మంచి వాతావరణంలో తిరుణాలను పూర్తి చేసుకోవడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం. ఈ సందర్భంగా నిర్వాహకులు తిరునాళ్లకు వచ్చే భక్తులందరికీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తరపున శుభాకాంక్షలు. తెలిపారు.

## శవాలపైన పేలాలు ఏరుకునే అంబటి ...నువ్వా మంత్రి నాదెండ్లను విమర్శించేది

### టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి



నరసరావుపేట మేజర్ న్యూస్ :

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పై మాజీ మంత్రి అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి స్పందించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఓ రెస్టారెంట్ సెప్టిక్ ట్యాంక్ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తికి రూ.5 లక్షల పరిహారం ఇప్పిస్తే అందులో వాటా కావాలని అడిగిన నువ్వా ....అంబటి రాంబాబు మంత్రి నాదెండ్ల మనోహర్ ని విమర్శించేది అంటూ ఘాటుగా స్పందించారు. శవాలపై పేలాలు ఏరుకునే అంబటికి కూటమి నాయకుల్ని విమర్శించే అర్హత లేదన్నారు. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎంతో అవినీతి జరిగిందన్నారు. ఇసుక, మట్టి మైనింగ్, లాటరీ మద్యం దుకాణాలతో పాటు చిట్ట చివరికి పుచ్చకాయల వ్యాపారం అనుమతుల్లోనూ అవినీతి చేశారని ధ్వజమెత్తారు. మంచి నీటి చెరువును శుద్ధి చేయకుండానే ఆ నీటిని హాస్టళ్లకు సరఫరా చేయడంతో ఎంతమంది బాలికలు అస్వస్థతకు గురయ్యారని గుర్తు చేశారు. నీ అవినీతి అక్రమాలు చూస్తే సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలు కన్నా లక్ష్మీ నారాయణకు ఎమ్మెల్యేగా 30 వేల మెజార్టీ ఇచ్చారన్నారు. ఇక ఎప్పుడూ ఆ నియోజకవర్గంలో నువ్వు గెలవలేవనే మీ అధినేత గుంటూరుకు తరలించాలన్నారు. గత వైసిపి పాలన ఎంతో అధ్వాన్నంగా ఉందని అందుకనే రాష్ట్ర ప్రజలు ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వ హయాంలో టన్నుల కొద్దీ పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేశారన్నారని దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని మానుకొండ జాహ్నవి కొనియాడారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మించేందుకు సీయం చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వీటితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా సీయం చంద్రబాబు నిరంతరం చూస్తున్నారని మానుకొండ జాహ్నవి చెప్పారు.

## నేడు ఎస్ .హెచ్ .ఓ. లో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

### ఆరోగ్య అవగాహన సభ

గుంటూరు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 9వ తేదీ (ఆదివారం) ఉదయం గుంటూరులోని 2/1 బ్రాడీపేటలో గల ఎస్ .హెచ్. ఓ. మీటింగ్ హాల్లో “మహిళలకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం– ఆరోగ్య పరిరక్షణ చర్యలపై శాస్త్రీయ అవగాహన సభ” నిర్వహిస్తున్నట్లు నిర్వహణ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్, పావులూరి రమేష్ శు క్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించే ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు జరుగుతుందన్నారు .శిబిరంలో ప్రముఖ స్త్రీల ,ప్రసూతి , సంతాన సాఫల్య వైద్యనిపుణులు డాక్టర్ డి పద్మజ పాల్గొంటారన్నారు. అంతేకాక మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రయోజనార్థం ఈనెల 31వ తేదీ వరకు అతి తక్కువ ఖర్చుకే మహిళలకు సంబంధించిన అన్ని రకాల హోర్మోన్ పరీక్షలు ,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కేవలం 1250 రూపాయలకే 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు .ఈ సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు

## ఈనాటి బాలలే రేపటి పౌరులు అన్న చీఫ్ విప్ జీవి



వినుకొండ మేజర్ న్యూస్ వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో గీతాంజలి స్కూల్ ఫేర్వెల్ సెలెబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని, వాటిని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి.

# మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు

- బెంగళూరులోని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవ వేడుకలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటా యని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకలను "యాక్సల రేట్ యాక్షన్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరులోని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు నడుపుతున్న విప్లవాత్మక మార్పులు మరియు వారి ప్రతిభను ప్రజలకు తెలియజేయడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమన్నారు. విద్య, ఆరోగ్యం, విజ్ఞానం, మరియు అన్ని రంగాల్లో మహిళలకు అవగాహన పెంచడానికి అంకితమైన ఈ కార్యక్రమాలు మహిళల ప్రతిభను ప్రపంచానికి అందించడం లక్ష్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఎన్‌జీవో సోషల్ యాక్టివిస్ట్ రంగనాయకమ్మ మాట్లాడుతూ మహిళలు జీవితంలోను,



సమాజంలోని సమస్యలపై గట్టిగా పోరాడాలని తెలిపారు. మహిళలు ఎప్పుడూ కూడా తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. తమ బలాలను పెంచుకుంటూ బలహీనతలను అధిగమించాలన్నారు.

అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు బహుమతులను అందజేసారు. కార్యక్ర మానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి సాధించాలి అంటే కూటమి ప్రభుత్వం తోటి చంద్రబాబుతోటే సాధ్యమన్న చీఫ్ విప్ జీవి



వినుకొండ మేజర్ న్యూస్‌వినుకొండలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు జ్యోతిరావు పూలే, ఎన్టీఆర్ బాటలో రాష్ట్రంలో మహిళా సాధకారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పదింతలు కృషి చేస్తున్నారని అన్నారు ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నాడు జ్యోతిరావు పూలే దంపతుల సంస్కరణ ఉద్యమంతో మహిళా సాధికారితలో విద్య అవసరం గురించి తెలిపారని వారి సంకల్పాన్ని ఆడవారికి ఆస్తి హక్కు ద్వారా ఎన్టీఆర్ ముందుకు తీసుకుని వెళ్లారన్నారు. అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రగతి పథాన ముందుకు నడిపిస్తున్నారన్నారు. శనివారం వినుకొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తెలుగింటి ఆడపడుచులు, మాతృసమానులైన మహిళామణులకు జీవీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన జీవీ మహిళా సాధికారిత, వారికి రక్షణ తెలుగుదేశం సిద్ధాంతాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళలకు ర్యాపిడో వాహనాలు అందించడం వారికి ఉపాధి అవకాశాల్లో కొత్తశకానికి నాందిగా పేర్కొన్నారు. తద్వారా మహిళలకు ఉపాధి, రక్షణ రెండూ లభిస్తాయన్నారు. మహిళా హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ సందర్భంగానే తన విజయాలు బాటలు వేసింది, ఆది గురువుగా నిలిచింది తన మాతృమూర్తి అని గుర్తు చేసుకున్నారు. ఆమెతో పాటు అక్క ఎంతో చేశారన్నారు. అలాంటి అక్కచెల్లెమ్మలు అందరికీ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మహిళా కౌన్సిలర్లు, మహిళా ప్రజాప్రతినిధులు, తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏకైక మహిళా స్నేహపూర్వక గ్రామంగా నందిగామ

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.
- ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి: జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలము లోని నందిగామ గ్రామ పంచాయతీలో శనివారము అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళా స్నేహ పూర్వక గ్రామ శిక్షణ కార్యక్రమం, ప్రత్యేక గ్రామ సభను నంది గామలో నిర్వహించారు. పల్నాడు జిల్లాలో ఏకైక మోడల్ మహిళా స్నేహ పూర్వక గ్రామముగా నందిగామ ఎంపికైనది. గ్రామ పంచాయతీలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమములో ముఖ్య అతిథి గా జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నందిగామ ఎస్ డబ్లు పీ సి షెడ్ జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు కలిగి ఉందని, ఈ స్ఫూర్తి ని కొనసాగించాలని ఇక్కడి హరిత రాయబారులను ప్రశంసించారు. ఉత్తమ మోడల్ మహిళా ఫ్రెండ్లీ గ్రామం గా ఎంపిక అయిన నందిగామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి గ్రామాల అభివృద్ధి తో పాటు సర్వతోముఖ అభివృద్ధి కి తోడ్పడుతుందని పేర్కొన్నారు. గ్రామములోని మహిళా గ్రీన్ అంబాసిడర్లను ఘనంగా సన్మానించారు. వీరితో పాటు గ్రామంలోని అన్ని శాఖల లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది ని కూడా సన్మానించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించి హాకీ క్రీడ లో జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన ధరణి ని కూడా సన్మానించారు . మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామం లోని మహిళలు, ఉద్యోగినులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

# వృద్ధ మహిళలకు తహసీల్దార్ సురేష్ నాయక్ చేయూత



**వినుకొండ మేజర్ న్యూస్** వృద్ధా ఆశ్రమం సందర్శించి... అక్కడ మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్ వినుకొండ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని... పట్టణ సమీపంలోని వృద్ధ ఆశ్రమం ను తహసీల్దార్ సురేష్ నాయక్ సందర్శించారు... వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు...

అనంతరం వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలు, బియ్యం పంపిణీ చేసి... వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్లం ఇంజనీరింగ్ కళాశాల 14 వ వార్షికోత్సవ వేడుకలు



గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ : గుంటూరు శివారు లోని కళ్లం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు శనివారం 14 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారని కళాశాల డా. యం ఉమాశ ంకర రెడ్డి తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సి హెచ్ దినేష్ రెడ్డి, ఐ ఆర్ ఎస్ , సీనియర్ డివిషనల్ ఇంజనీర్, విజయవాడ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితంలో ప్రతి మార్పును గమనిస్తూ తదనుగుణంగా నిర్ణయాలు, ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. కళాశాల వ్యవస్థాపకుడు కళ్లం హరనాథరెడ్డి ఒక గొప్ప ఉదాహరణగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి వ్యక్తిగతంగా, సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సభలో ప్రత్యేక అతిథి గా పాల్గొన్న శ్రీదేవి సిరా, వైస్ ప్రెసిడెంట్, స్మార్ట్ బ్రిడ్జ్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక విప్లవ మార్పులతో పాటు విద్యార్థులు త్వరిత గతిన నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, ప్రస్తుత ఉపాధి కల్పనకు ఉపయోగపడే అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యా సంబంధిత సర్టిఫికెట్స్ ను సమకూర్చు కోవాలని సూచించారు. వార్షికోత్సవ కార్యక్రమాలు లో భాగంగా ఈ విద్యాసంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు కు 25 లక్షల రూపాయల మెరిట్ స్కాలర్షిప్స్ ను అతిథులు ద్వారా అందజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ను విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కళ్లం మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ పి వెంకటేశ్వర రెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్లం నవ్య, వివిధ విభాగాధిపతులు, కళాశాల ఉపాధి కల్పన శాఖ ముఖ్య అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు పాల్గొన్నారు.

## కూటమి కూసాలు కదలాలి..విద్యార్థులకు మేలు జరగాలి

- వైసీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య
- 12న ఫీజు పోరు జయప్రదం చేయాలని పిలుపు



గుంటూరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ కూసాలు కదిలే రీతిలో ఫీజు పోరును జయప్రదం చేయాలని వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా.. విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలని ఆయన హెచ్చరించారు. ఈనెల 12వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గుంటూరులోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిన్నాబత్తిన వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థి నేతల సమావేశం జరిగింది. సమావేశంలో పలు కళాశాలల కమిటీ అధ్యక్షులు మణి చౌదరి, సుభానీ, శ్రీకాంత్, ప్రవీణ్, మస్తాన్ రెడ్డి, వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బడే జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గురిశెట్టి రవి, గంటి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మస్తాన్, కరీం, రాజేష్, అజయ్, జిల్లా కార్యదర్శులు సన్ని, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి స్త్రీలు చేస్తున్న సేవలు ఎనలేనివి

జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డా. పి.రేవతి



పెదకాకాని మేజర్ న్యూస్ :- మహిళా ఒక తల్లిగా, చెల్లిగా, వైద్యు రాలిగా, ఉద్యోగినిగా, పారిశ్రా మికవేత్తగా సమాజానికి ఎనలేని సేవలు చేస్తుందని జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డా.పి.రేవతి అన్నారు. శనివారం మండల పరిధిలోని తక్కెలపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెంట్ ఆఫ్ ఆటో డెంటిక్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిబార్ కళాశాల డీన్ డాక్టర్. లింగమనేని కృష్ణ ప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతితోనే సమాజ అభ్యున్నతన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జయదీప్ మహేంద్ర మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు పురోగతిని చూపిస్తున్నారని కొనియాడారు. ప్రతి మహిళా దుర్గామాత ప్రతిరూపమని, దేశ సేవలో కూడా మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల డైరెక్టర్ డా.టి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్.బివి. రమణారెడ్డి, డాక్టర్ వై.సమత, డాక్టర్ ఈ. శ్రీదేవి, డాక్టర్ టి. దేవకి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం స్త్రీ శక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులను. పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షురాలు కే.సం నేని శ్రీ అనిత మాట్లాడుతూ సమాజంలోని ప్రతి పురుషుడు అభివృద్ధి పథంలో నడిచేందుకు మహిళ ప్రధాన ఆధారంగా నిలుస్తున్నదని అన్నారు. సమాజంలో మహిళలకు సముచిత. స్థానం కల్పించి ఆర్థిక పురోగతికి కూటమి ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో గొడవర్రు. సర్పంచి విశ్వనాథపల్లి ఉమాదేవి, మాజీ ఎంపీపీ ఉన్నం ఝాన్సీ, స్త్రీ శక్తి ట్రైనర్ కొండపనేని అలేఖ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డా.చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ డిపో నందు నరసరావుపేట నుండి గుంటూరు వెళ్ళుటకు నూతనంగా నాన్ స్టాప్ బస్సును ఏర్పాటు చేసారు. ఈ సంద ర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా. చదల వాడ అరవింద బాబు కొబ్బరి కాయ కొట్టి పచ్చ జండా ఊపి బస్సును ప్రారంభించి బస్సులో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్టీసీ డీమ్ ఆర్టీసీ సిబ్బంది కూటమి నేతలు పాల్గొన్నారు...

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:** మహిళలు పురుషులకు దీటుగా నేడు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని, తగిన ప్రోత్సాహమే వారికి పెట్టుబడి అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అరవిందబాబు అతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కుటుంబాన్ని కాపాడే బలం సమాజంలో వెలుగు నింపే శక్తీ మహిళకు మాత్రమే సాధ్యమని మహిళల అంటేనే అభివృద్ధి సమాజ పురోగతి మహిళా సాధికారిత సాధ్యమైనప్పుడే దేశాభివృద్ధి పూర్తిగా సాకారమవుతుందని పేర్కొన్నారు. అనంతరం కోట సెంటర్ నందు రోడ్ సేఫ్టీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా పారిశుధ్య మహిళా కార్మికులకు రిఫలెక్ట్ జాకెట్లను అందజేశారు. వారితో కలిసి చీపురు పట్టి రహదారిపై పారిశుద్ధ్య పనుల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమం పై మండల పరిషత్ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్.**

తెనాలి డివిజన్ పరిధిలో రీ సర్వే కార్యక్రమం అమలు జరిపేందుకు దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .తెనాలి డివిజన్ పరిధిలోని చేబ్రోలు ,కాకుమాను పొన్నూరు ,తెనాలి, దుగ్గిరాల మంగళగిరి ,కొల్లిపర మండలాల నుండి ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు ముగ్గురు డిజిటల్ అసిస్టెంట్లు నలుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం ఫీల్డ్ వెరిఫికేషన్ నిమిత్తం మండల పరిధిలోని దేవరపల్లి అగ్రహారం మరియు చింతలపూడి గ్రామాలను సందర్శించారు .ఈ కార్యక్రమంలో తెనాలి డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూపారాణి అధ్యక్షత వహించగా మండలాల విస్తరణ అధికారులు మరియు డి ఓ టి లు ఏ. గోపాలరావు, జా హ్నవి రఘు బాబు, బోయే.జు బాబు సమిత్వ ప్రోగ్రాం ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం

**చంద్రబాబు దార్శనికతతోనే స్వయం సహాయక సంఘాల వృద్ధి**

**ఎన్టీఆర్ మహిళలకు కల్పించిన ఆస్తి, రాజకీయ హక్కులతో విప్లవాత్మక మార్పులు**

**మహిళా దినోత్సవం సందర్భంగా ఆటోలు, కుట్టు మిషన్లు పంపిణీ**

**పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్: దేశ అభివృద్ధిలో సగం అన్నట్లు దూసుకుపోతున్న మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నామని పల్నాడు జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ఆయన సందర్శించి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. వ్యాపారాలు జరుగుతున్న తీరు... లాభ, నష్టాల వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలను అందించడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, చంద్రబాబు దార్శనిక ఆలోచనలతో ఎంతోమంది మహిళలు స్వయం సహాయక సంఘాల చేయూతతో ఆర్థిక వృద్ధి సాధించారని గుర్తు చేశారు. బాల్య వివాహాలను, అత్యాచారాలు, దాడులను ఎదుర్కొంటూ, నారీమణులు ఎదుగుతున్న తీరు అభినందనీయమన్నారు.

**ఆటోలు, కుట్టు మిషన్లు పంపిణీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాకు చెందిన పలువురు మహిళలకు మంత్రి గొట్టిపాటి ఎలక్ట్రిక్ ఆటోలు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక చేయూత కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆటోలు, కుట్టు మిషన్లతో ఆర్థిక చేయూత సాధించాలని లబ్ధిదారులను మంత్రి ప్రోత్సహించారు. అదే విధంగా విస్తరాకుల పరిశ్రమలు వంటివి గ్రామాల్లో మరిన్ని ఏర్పాటు చేస్తే అనేక కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ఆ దిశగా ఆలోచించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు, ఇతర కార్యక్రమాలు జరిగేప్పుడు మహిళలు నిర్వహించే పరిశ్రమల నుంచే కొనుగోళ్లు జరిగేలా తాము ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణ దేవరా యలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్ బాబు, ప్రత్తిపాటి పుల్లా రావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి, అధికారులు, స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరిగిన ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల 40 వ వార్షికోత్సవ వేడుకలు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : పోటీ ప్రపంచంలో నైపుణ్యాలే విజయానికి మూలాధారమని,భవిష్యత్తు సాంకేతికతను రూపుదిద్దుతూ, నూతన ఆవిష్కరణలతో సాంకేతిక విప్లవానికి విద్యార్థులు నాంది పలకాలని ఇన్ఫోసిస్ డి.ఎమ్ సురేష్ నర్రా పేర్కొన్నారు. శనివారం జరిగిన ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత డా. కె. చంద్రబోస్, ఇన్ఫోసిస్ డి.ఎమ్ సురేష్ నర్రా ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కళాశాలలో అర్హులైన 317 మంది విద్యార్థులకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున, మొత్తం రూ. 63.40 లక్షల రూపాయల పూర్ అండ్ మెరిట్ స్కాలర్షిప్‌లను, వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఎండోమెంట్ క్యాష్ అవార్డులను అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. 2006 - 2007 వార్షిక విద్యా సంవత్సరం నుండి ఇప్పటి వరకు భారీ సంఖ్యలో 2,711 మంది విద్యార్థిని,విద్యార్థులకు మొత్తం నాలుగు కోట్ల, నలభై ఐదు లక్షల, మూడు వేల రూపాయల (4,45,03,000/-) నగదు స్కాలర్ షిప్‌లను అందజేసినట్లు కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డా.కె. చంద్రబోస్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాల చేరువకు ప్రతిభే ప్రధాన మార్గమని, వినూత్న ఆలోచనలు వ్యక్తిని అసాధారణ స్థాయికి తీసుకెళ్లగలవని పేర్కొన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులను కళాశాల పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి**

పెదకాకాని మేజర్ న్యూస్:- ఈనెల 10న రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి అన్నారు. శనివారం పెదకాకాని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం లేదని జిల్లాలోని రైతు, కౌలు రైతులందరూ పదవ తేదీ సోమవారం డే శుభ్రంగా జరిగే మహా ధర్నాలో భాగంగా గుంటూరు చుట్టుకుంట పట్టగల వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ జగన్నాథం, పుప్పాల సత్యనారాయణ( బుజ్జి), వెంకటేశ్వర్లు, చంటి, సాంబశివరావు, ఎల్లారావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## యిర్మీయా మరణం వామపక్షాలకు తీరని లోటు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : సిపిఐ కార్యదర్శి యిర్మీయా మరణం వామపక్షాలకు తీరనిలోటని సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన యిర్మీయా సంస్కరణ సభలో ముందుగా యిర్మియా చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష నాయకుడిగానే కాక ఆనంద్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్గా ఆయన సేవలు మరువలేనివి అన్నారు. ఈ సంస్మరణ సభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి జ్ఞాన రాజ్ పాల్ ఏయన్ఆర్ జక్కం దళిత మహాసభ రాష్ట్ర నాయకులు కొరబండి అంథోని టీచర్ మాతంగి సాంబశివరావు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ యమ్ సుభాని న్యాయవాది బత్తిన శ్రీనివాస బాబు గుజ్జర్లపూడి జాన్ బాబు జయకుమార్ సురేష్ బాబు గుర్రం అనిల్ జోసెఫ్ ప్రేమకుమార్ తదితరు పాల్గొన్నారు.

## తల్లి పాత్ర ఎంతో కీలకం

నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలో పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లల పెంపకంలో అమ్మల పాత్ర చాలా విలువైనదని తెలియజేస్తూ పిల్లల చదువు పై తల్లిదండ్రులు మరికొంత శ్రద్ధ పెట్టి చదివించాలని, పాఠశాలలకు రోజూ హాజరగునట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. గ్రామ మొదటి మహిళ అయిన గ్రామ సర్పంచ్ దూపాటి రత్తమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లులను స్టేజి పైకి పిలిచి సత్కరించి పంపారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని అంగన్వాడి టీచర్స్, సి ఆర్ పి బాబు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు చేబ్రోలులో నీలంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల

చేబ్రోలు, మేజర్ న్యూస్



మండల కేంద్రమైన చేబ్రోలు లోని అప్పాపురం కల్వకట్టపై (కొత్త కాల్వ) ఉన్న శ్రీ నీలంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి 4.వ తిరునాళ్ళ మహోత్సవం ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు ఆలయ పీఠాధిపతి లక్ష్మీ నాగరాజు శనివారం తెలిపారు. అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకొని ఆలయం వద్ద పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం భక్తులు ఆలయం వద్దకు వచ్చి తమ



మొక్కుబళ్లను చెల్లించుకోవచ్చని చెప్పారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్ళు పొంగించవచ్చు. ఆదివారం సాయంత్రం ప్రభలు, పసుపు కుంకుమ బళ్ళతో ఎవరైనా ఆలయం వద్దకు చేరుకొని మొక్కుబళ్ళు చెల్లించుకోవచ్చు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారి ఆలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బు తెలిపారు. ప్రతి బుధవారం ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అమ్మవారి వాక్కులు చెప్పబడతాయని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి ఎవరైనా భక్తులు విరాళాలు ఇవ్వవచ్చని తెలిపారు. భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారి తిరునాళ్లను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సత్తెనపల్లి చైర్మన్‌కు చిరు సత్కారం

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలో అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అభ్యుదయ విజ్ఞాన సమితి అధ్యక్షులు మాడా మల్లికార్జునరావు, కొత్త లక్ష్మయ్య, దివ్వెల శ్రీనివాసరావు, పిల్లుట్ల ఆంజనేయులు, కొత్తూరు విశ్వేశ్వరరావు, షేక్ జాకీర్, మద్ది భాస్కరరావు సత్తెనపల్లి నాసరయ్య షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తుశిల్పి.. స్త్రీ మూర్తి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపా లన, కార్య నిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజ యంగా పోషిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలియచేస్తున్నానంటూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవసరమైన అండదండలు అందిస్తుంది. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయో జనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నాము. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొందారు. స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవా దాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకి ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహు ముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాము. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

### ఎన్నారై కళాశాల ఫెస్ట్ లో అలరించిన మ్యాడ్ 2 చిత్ర బృందం...

మేడికొండూరు, మేజర్ న్యూస్: మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఫెస్ట్ సరితం 2k25 రెండో రోజులో భాగంగా శనివారం.మ్యాడ్ 2 చిత్ర బృందం అలరించింది. దీనికి డైరెక్టర్గా పనిచేస్తున్న కళ్యాణ్ శంకర్ అండ్ చిత్ర బృందం లో సినీ హీరోస్ -నార్నేనితిన్ సంగీత్ శోభన్. తో పాటు ప్రియాంక జవాల్కర్ కూడా విచ్చేసి తమ సినిమా ప్రమోషన్ కోసం వస్తున్న ఆదరణ ఈ కళాశాలలో కూడా పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కష్టపడి చేస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందన్నారు. ముఖ్యంగా యూత్ ఎంతో ఆదరిస్తారని డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ తెలియజేశారు. ఈనెల 28వ తారీఖున రిలీజ్ అవుతున్న మా సినిమాను సూపర్ హిట్ చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు.అలాగే వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు చిత్ర బృందంతో కలిసి ఫోటోలు తీయడానికి షేక్ అండ్



ఇవ్వడానికి విద్యార్థిని విద్యార్థులు పోటీపడ్డారు.అలాగే ఫ్యూజన్ బ్యాండ్ ద్వారా అలాగే అక్సర్ ఖాన్ ద్వారా నృత్య ప్రదర్శన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్ అలాగే బెస్ట్ కన్వీనర్ ప్రొఫెసర్ కోటేశ్వరావు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు వివిధ శాఖ అధిపతులు వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి రావు . చంద్రమౌళి నాగేశ్వరావు రెహమాన్ కేసర్ సౌజన్య బోధన సిబ్బంది పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |